# ఆదిత్య డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా వారికి ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించారు. తదుపరి డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కర్తవ్య దీక్షకు, క్రమశిక్షణ కలిగిన జీవితానికి, నిలువెత్తు నిదర్శనం, పేద, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. మహనీయులు అవడానికి పేద, ధనికతో సంబంధం లేదని, కృషితో సాధన చేస్తే ఏదైనా సాధించగలమని నిరూపించిన స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అనిఅన్నారు. అంబేద్కర్ త్రిసూత్ర పథకం ఎందరికో మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


16వ సూర్య నేటి దినపత్రిక

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,7 డిశంబర్ 2023


# రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది

**– రైతులెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదు**

**– పంట దెబ్బ తిన్న ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది**

**– క్షేత్రస్థాయి అధికారుల వీసీలో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా వెల్లడి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసి నేపథ్యంలో వరిపంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వ అన్నివిధాలా అండగా నిలుస్తాదని, పంట నష్టపోయిన ప్రతి రైతున ప్రభుత్వ ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు తోడుగా ఉంటుందని, రైతుల వద్ద ఉన్న ధాన్యం ఏ స్థితిలో ఉన్నా ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు నరకంటే తక్కువకు మధ్య వర్తులు ఎవ్వరికి అమ్ముకో వద్దని కలెక్టర్ సూచించారు. పొలాల్లో ఉన్న నీటిని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సహకారంతో బయటకు పంపించడం జరుగుతుందని వ్యవసాయ, ఇరిగేషన్, డ్రైయిన్స్ అధికారులు.. డ్వామా సిబ్బందితో సమన్వయం చేసుకొని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పొలాల్లో నీటిని బయటికి పంపించి వరిపంట



రక్షించాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. దెబ్బతిన్న ఉద్యాన పంటలకు 80% సబ్సిడీతో రైతులకు విత్తనాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి వరిపంట నష్టపోకుండా రైతులకు పలు సూచనలను, సలహాలను అందించాలని కలెక్టర్ కోరారు. అధిక వర్షాల వల్ల వరిపంట నష్టపోకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారులు సూచించిన జాగ్రత్తలు చేపట్టి పంట నష్టాన్ని నివారించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**– పంట పొలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించాలి**

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్**

**కాకినాడ / సామర్లకోట, మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజులుగా మిచ్చాంగ్ తుఫాన్ భీభత్సంతో చేతికి అందివచ్చిన రైతు పంటలు నేలపాలై కాకినాడ జిల్లాలో రైతాంగం కన్నీరు ఆలపిస్తున్నారని తక్షణమే తడిసిన ధాన్యాన్ని వెంటనే కనుగోలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి కే.బోడకొండ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కాకినాడ జిల్లాలో సామర్లకోట, జగ్గంపేట, పిఠాపురం, గొల్లప్రోలు, కాకినాడ రూరల్ తదితర ప్రాంతాలలో కల్లాలలో తడిసిన ఆరబెట్టిన ధాన్యాన్ని, పొలాల్లో నీటిలో మునిగిన ధాన్యాన్ని పరిశీలించారు. సిపిఐ బృందం ముందు రైతులు చేతికొచ్చిన పంట ఎలా పోయిందో, ప్రభుత్వం ఎలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో వారి ఆవేదనను వివరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతున్న మాటలకు ఆచరణలకు పొంతనలేదని విమర్శించారు. ఈ జిల్లాలో రైతు భరోసా కేంద్రాలు ఏమీ పని చేయడం లేదని, కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయడం లేదన్నారు. మరోపక్క జిల్లా వ్యవసాయ అధికారులు, మండల అధికారులు తడిసిన ధాన్యాన్ని అమ్ముకోవాలని సలహాలు ఇస్తున్నారని, రైస్ మిల్లర్లు చాలా తక్కువ ధరకు అడుగుతున్నారని, రైతుల కష్టాన్ని మిల్లర్లు దోచుకుంటున్నారని మధు అన్నారు. గతంలో ఏ తుఫాను వచ్చినా జిల్లా కలెక్టర్ వెంటనే పంట పొలాలను పరిశీలించే వారని, ప్రస్తుతం ఉన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఛాంబర్ విడిచి బయటకు రావడం లేదని, వెంటనే పర్యటించి రైతులను ఆదుకోవాలని మధు డిమాండ్ చేశారు. పొలాల్లో ఉన్న నీటి నిల్వను బయటకు పంపేందుకు అవసరమైన యంత్రాలను



ప్రభుత్వ సరఫరా చేయాలని, తడిసిన ధాన్యానికి మద్దతు ధర కేటాయించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కనుగోలు చేసి రైతులకు సొమ్మును వెంటనే చెల్లించాలని మధు డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ మాట్లాడుతూ నష్టపోయిన ఆహారపు పంటలకు ఎకరానికి రూ.40 వేలు, వాణిజ్య పంటలకు రూ.75 వేలు చొప్పున పరిహారం చెల్లించాలని, పంటలన్నిటికీ బీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రంగు మారిన తడిసిన ధాన్యం, మిర్చి, అరటి, మొక్కజొన్న, ప్రత్తి పంటలను నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలన్నారు. దాల్వా వరి సాగు చేసే రైతులకు అవసరమైన వరి విత్తనాలు ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఉచితంగా సరఫరా చేయాలని, కౌలు రైతులు తీసుకున్న పంట రుణాలు రద్దుచేసి తిరిగి రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మడగల రమణ, రైతు సంఘం నాయకులు అర్జున్ రావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే.అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శాక రామకృష్ణ, సక్కు రమణ, ప్రజానాట్యమండలి కళాకారుడు లక్ష్మణ, కార్మిక సంఘం నాయకులు చంటి, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలు సబ్ కలెక్టర్ పరిశీలన



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో వరి ధాన్యం సాగు చేసిన రైతులు తుఫాను వల్ల ఎంత నష్టపోయింది పరిశీలించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. రంపచోడవరం మండలం రంప గ్రామంలో వరి ధాన్యం సాగు చేసిన రైతు పొలాలను రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఈ సీజన్లో ఎన్ని ఎకరాలు వరి పంట వేసింది, అదేవిధంగా ఎన్ని ఎకరాలలో ధాన్యాన్ని కోత కోసింది వివరాలు అడిగారు. అదేవిధంగా ఇంకా ఎన్ని ఎకరాలు వరి కోత కోయవలసిఉన్నది సబ్ కలెక్టర్ శుభం బన్సల్ తెలుసుకున్నారు. అదేవిధంగా పంట పెట్టుబడి, ఖర్చులు వివరాలు సబ్ కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. తుఫాను వల్ల వరి సాగు చేసిన రైతులకు ఎంత నష్టం వాటిల్లింది టీం లు అంచనా వేస్తాయని ఆయన తెలిపారు.

## సివిల్స్, గ్రూప్స్ శిక్షణకు అర్హత ఇంటర్వ్యూలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యువతీ యువకులకు సివిల్ సర్వీసెస్, గ్రూప్1, గ్రూప్ 2 ఉద్యోగాల శిక్షణ కోసం రెండో లెవెల్ పరీక్షల్లో ఉత్తీర్ణత అయిన 120 మంది అభ్యర్థులలో మొదటి రోజు 38 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు.

రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల శిక్షణ కోసం సెకండ్ లెవెల్ పరీక్షల్లో ఉత్తీర్ణత పొందిన వారిలో రంపచోడవరం, మారేడుమిల్లి, దేవీపట్నం మండలాలకు చెందిన 38 మంది యువతీ యువకులకు కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన గిరిజన యువతీ యువకులు సివిల్ సర్వీసెస్, గ్రూప్1, గ్రూప్2 పరీక్షలకు ఈ ప్రాంతం నుండి ఉద్యోగాలు సాధించే విధంగా రెండుసార్లు అర్హత పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

ఈ పరీక్షల్లో ఎక్కువ మార్కులు వచ్చిన వారిని ఇంటర్వ్యూలకు పిలిచి అదేవిధంగా ఇంటర్వ్యూలో ఎక్కువ మార్కులు వచ్చినవారిని ఎంపిక చేసి, తొమ్మిది నెలలపాటు అర్హత సాధించిన యువతీ యువకులకు నిబంధనలు ప్రకారం శిక్షణ ఈనెల 15వ తేదీ నుండి రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో అనుభవజ్ఞులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ఇంటర్వ్యూలు మొత్తం మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మొదటి లెవెల్, రెండో లెవెల్, ఇంటర్వ్యూల్లో ఉత్తీర్ణత సాధించిన యువతీయువకులు శిక్షణ సద్వినియోగం తీసుకోవాలన్నారు. ఇంటర్వ్యూ కమిటీలో ఐటీడీఏ పీఓ తో పాటు ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ట్రైనింగ్ డిటిడబ్ల్యూఓ తేజస్విని పాల్గొన్నారు.

# మిచాంగ్ తుఫాన్ సృష్టించిన వరద బీభత్సం

**– రైతుల నడ్డి విరిచిన తుఫాన్**

**– దెబ్బతిన్న వందలాది ఎకరాల పంట పొలాలు**

**– పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు**

**– అన్నీ విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకలు**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపిడన ద్రోణి మిచ్చాంగ్ తుఫాను, ప్రభావంతో, మండలంలో మూడు రోజులగా భారీ వర్షాలు పడుతున్నాయి. కురుస్తున్న భారీవర్షాల వల్ల మండలంలోని వాగులు,వంకలు, చెరువులు ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి. అతిభారీగా పడుతున్న వర్షాల ప్రభావంతో అన్నవరం, గ్రామంవద్ద, వాగు పొంగి, ఆవాగు పై కట్టిన కలవర్ట్ పైనుంచి వరద పొంగి ప్రవహించటంతో, వాగుకు అటువైపుగా వున్న దాదాపు నలభై గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి తాత్కాలికంగా రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా పొంగి ప్రవహిస్తున్న వర్షపునీళ్లు, మండలంలోని పలుచోట్ల రహదారులపైనుంచి వరద ఉధృతి పొంగి ప్రవహించటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే పడుతున్న భారీ వర్షం వల్ల, మొన్నటివరకు నీళ్లు లేక వేల వేల పోయిన చెరువులు అన్నింటిలోకి నీళ్లు చేరుకొని, అలుగులు మీదనుంచి పొంగి ప్రవహిస్తున్నాయి. కురుస్తున్న వర్షాల ప్రభావంతో ముఖ్యంగా చెప్పలంటే రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి కనిపిస్తుంది. మండలంలో వందలాది,ఎకరాల్లోభూముల్లో వరి, మిర్చి,లంక పోగాకు,జొన్న,మినుము, పెసర,మొక్క జొన్న,(అపరాలు) పంటలను రైతులు పండిస్తున్నారు. అట్టి పంటలను మిచ్చాంగ్ తుఫాను ప్రభావంతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది, గాలి వానకు వరి చేలు పడిపోయాయి, కోసిన వరి పనలను, కొందరు రైతులు కుప్పగా వేసి బరకాలు పైనకప్పి తాతక్కాలికంగా! భద్రపరిచారు, కాని చేతికందిన పంట నోటికి అందకుండా పోయిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అదేవిధంగా మిర్చి పంటలు పండిస్తున్న రైతుల పరిస్థికూడా అలాగే దర్శనమిస్తుంది. మిర్చి చేలు కూడా చాలా వరకు నీట మునిగాయి, తీవ్రంగా విస్తున్న గాలికి మొక్కలు మధ్యలో విరిగి పడిపోయాయి, దింటో మిరప పంటను పండిస్తున్న రైతులు వేలాది రూపాయలు దారపోసి, ఈ తుఫాను వల్ల పూర్తిగా నష్టపోయిన పరిస్థితి కనిపిస్తుంది. అదే విధంగా ఉభయ గోదావరి జిల్లాల్లో మండలంలో పండించే శభరి లంక పొగాకు పెట్టింది పేరు, అటువంటి ఈ లంక పోగాకును వందలాది ఎకరాల్లో రైతులు పండిస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పండిస్తున్న పంటలు ఈతుఫాను వల్ల, పడిన వర్షానికి చాలావరకు లంకపోగాకు చేలు పూర్తిగా నీట మునిగాయి, దింటో లంకపోగాకు పండించే రైతులు పూర్తి స్థాయిలో నష్టపోయిన పరిస్థితి మండలంలో నెలకొంది. మొత్తం మీద ఈ "మిచాంగ్ తుఫాన్" సృష్టించిన బీభత్సం వల్ల మండలంలోని రైతులు పూర్తి స్టాయిలో నష్టపోయారు, ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారాలు అందించాలని రైతులు కోరుతున్నారు. ప్రతీ రైతు పొలాలను చూసి, గుండెపలిగేలా విలపిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రతీ ఎకరాకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సి.పి.ఎం.పార్టీ సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ,నాయకులు జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు,బీరక సూర్య ప్రఖాస్ రావు,సవలం రాజేంద్రప్రసాద్, జనసేనపార్టీ మండల అధ్యక్షులు,ములకాల సాయి కృష్ణ, కోరుతున్నారు.నష్టపరిహారం అందని పక్షంలో రైతులను ఏకంచేసి ధర్నాలు,రాస్తారోకో, న్యాయం జరిగే వరకు చేస్తామని హెచ్చరించారు.

# అంబేద్కర్ బాటలోనే అందరూ నడవాలి

**– ఎయమ్‌సి చైర్మన్ కృష్ణారెడ్డి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ విధి విధానాలు అందరికీ ఆదర్శమని, అంబేద్కర్ వేసిన బాటలోని అందరూ ప్రయాణించాలని నేను, నా దేశం ఈ రెండింటిలో ఏది ముఖ్యమైనదంటే నా దేశమే అత్యంత ముఖ్యమైనదని చాటిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా రామవరం గ్రామసచివాలయం నందు జరిగిన కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ గిరడా గంగా భవాని, గ్రామ ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి గొలుగూరి గౌతమి లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు.. అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి బి ఆర్ అంబేద్కర్ అని,దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని,ప్రతిపౌరుని నైతికాభివృద్దే దేశాభివృద్ధి" అని నమ్మిన మంచి భావజాలం కలిగిన వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని ఈ రోజున ఆ గొప్పవ్యక్తిని స్మరించుకోవడం మన బాధ్యత అనీ,అంబేద్కర్ చెప్పిన గొప్ప మాటలు ఎంతో ఉపయోగం అని ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన విధానం అంబేద్కర్ విధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వై ఎస్ ఆర్ సి పి పార్టీ నాయకులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ధాన్యం గింజా ప్రభుత్వం కొంటుంది

**– ఇది జగన్ ప్రభుత్వం రైతులు అధైర్య పడవద్దు**




**సామర్లకోట,మేజర్‌న్యూస్:** సామర్లకోట మండలం పి.బి.దేవం. అన్నపూర్ణ లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటి వద్ద రై తులతో గ్రామ నాయకులు ఎం పి టి సి సభ్యులు మలకల సూరిబాబు మాట్లాడారు. మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో జగనన్న ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది అని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతోపాటు అధికారులు ఎక్కడికక్కడ రంగంలోకి దిగారు. 211 సహాయ శిబిరాలకు సుమారు 10 వేల మందిని తరలించారు. క్యాంప్ కార్యాల యం నుంచి సీఎం జగన్ గారు ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే తడిసిన రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లకు,అధికార్లకు సూచించారని,ఏటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు తగు సూచనలు ఇచ్చారని సహాయ చర్యల పై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని టి డి పి నాయకులు మొసలికన్నీరు ఒలకపోస్తూ హడావిడి చేస్తూ తమ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నారని,రైతుల మనోధైర్యాన్ని కృంగదేస్తున్నారని మలకల సూరిబాబు అన్నారు. ఈ ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏమి చేయాలో అన్నీ చర్యలు చేస్తుంది అని సూరిబాబు చెప్పారు. గ్రామం లో పంటపొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, సోసైటి అధ్యక్షులుమలకల వరాల బాబు,తోటకూర శ్రీనివాస ప్రకాశరావు, పేపకాయల సత్తిబాబు,పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మునిగిన పంటలను పరిశీలించిన అధికారులు ప్రజాప్రతినిధులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావం కారణముగా కురిసిన బారీ వర్షాలతో నీట మునిగిన పంట చేలను జడ్పీటీసీ సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, ఏవో జె.పట్టాభిరామయ్య, ఇరిగేషన్ ఎఇ పిల్లా సత్యనారాయణ, ఈఓఆర్డీ డి.శ్రీనివాసరావు ర్యాలి, వెలిచేరు రాజవరం పేరవరం, నార్కెడ్మిల్లి తదితర గ్రామాలలో నీట మునిగిన పంటలను పరిశీలించారు. అన్ని గ్రామాలలో తుఫాను వల్ల నష్టపోయిన పంటల నమోదు విషయంలో వ్యవసాయ సహాయకులకు తగిన ఆదేశాలిచ్చారు. ఉపాధి హామీ సిబ్బందితో పంట బోదులలో పూడికతీత పనులను, గ్రామాలలో పారిశుధ్యం పనులను పరిశీలించారు. వెలిచేరు – రాజవరం గ్రామాల మధ్య కాలువ గట్టుకు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. మండలము లోని 17 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచుల ఆధ్వర్యంలో పారిశుధ్యం పనులు చేపట్టినట్లు తెలియజేసారు. ఈ పరిశీలనలో సర్పంచులు వేముల శ్రీనివాస్, పాలా నాగేశ్వరరావు, గంటి విజయభారతి నాగేశ్వరరావు, ఎంపీటీసి సభ్యులు వేముల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు కె.ఎస్.ఆర్. కృష్ణమాచార్యులు, యు.చంద్రశేఖర్ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రైతులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌కి ఘన నివాళి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇన్చార్జ్ మరియు పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్ నాయకత్వంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య ఆధ్వర్యంలో రేచర్ల పేటలోని డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకుని పూలదండలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ పేదరికంలో పుట్టడం శాపం కాలేదని తన తెలివితేటలతో భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడం ద్వారా నిరూపించిన అపర మేధావి అని కొనియాడారు. దేశాన్ని నడపడంలోను, ప్రజలకు సుపరిపాలన చేయడంలోను అనుసరించవలసిన విధానాలను దశాబ్దాల క్రితమే ఊహించి జాగ్రత్తలు తీసుకున్నారనీ ఇంకో శతాబ్దం అయినా చెక్కుచెదరని పునాదిని అందించిన డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ సేవలని భావితరాలవారికి అందచేయడం మన కర్తవ్యమని అన్నారు. అదేవిధంగా నేడు కాకినాడ సిటి ఉపాధ్యక్షులు సత్యన్నారాయణ ఆధ్వర్యంలో టీం సభ్యుల బృందం ముంబైలోని చైత్య భూమి వద్ద తాము కాకినాడ సిటిలో గత నలభై రోజులు భీం యాత్రని జరిపి వివిధ ప్రాంతాలలోని అంబేడ్కర్ విగ్రహాల వద్దనుండీ కలశాలలో సేకరించిన మట్టిని అక్కడ కలిపి బాబా సాహెబ్ అంబేడ్కర్‌కి అంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాంటా రవిశంకర్, మనోహర్ లాల్ గుప్తా, పచ్చిపాల మధు, ముత్యాల దుర్గాప్రసాద్, కోడి శ్రీను, కంచుమర్తి రాము, పైడిపాల బుజ్జి, కొండ్రు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొన్న వైస్‌చైర్మన్



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం స్థానిక మున్సిపల్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరూ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, ఎస్సీ, ఎస్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు ఘన నివాళి



పెద్దాపురం, మేజర్ న్యూస్ : లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ సెంటర్‌లో బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలపాల సూరిబాబు మాట్లాడుతూ ఎన్నో కష్టాలు, నష్టాలకు ఓర్చి అంబేద్కర్ తన జీవితాన్ని కొనసాగించారని, అందరికి చదువు రావాలని, అందరికి పని దొరకాలని ఆయన ఆశించారని కాని అలాంటి ఆశ పూర్తిస్థాయిలో నెరవేరలేదని, ఆయన తెలిపారు. మన కోసం మనం తయారుచేసుకున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు మనం ఇచ్చే ఘన నివాళి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరపురపు శ్రీనివాస్, కూనిరెడ్డి అప్పన్న, దారపురెడ్డి కృష్ణ, వడ్డి సత్యనారాయణ, క్రాంతికుమార్, పలువురు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం నమోదు చేసి నివేదిక అందచెయ్యాలి

- రైతు ఎటువంటి నష్టం లేకుండా చూడాలి
-జిల్లా ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాను కారణంగా జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన సంభవించిన పంట నష్టాలను గుర్తించి రైతులకు పూర్తి భరోసా ఇచ్చే విధంగా సంతృప్తి పరచడం లక్ష్యంగా ఎన్యూమరేషన్ చేయాలని సీనియర్ ఐఏఎస్ అధికారి, జిల్లా ప్రత్యేక అధికారి, సి ఆర్ డి ఎ కమీషనర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. కె.మాధవీలత లు అధికారులను ఆదేశించారు. బుధవారం తుఫాను అనంతరం పరిస్థితులపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ప్రత్యేక అధికారులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి శ్రీవైయస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి జిల్లా ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, జిల్లా ఎస్పీ పి. జగదీష్, మున్సిపల్ కమిషనర్ కే.దినేష్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ వలన నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని, ఆమేరకు రైతుల్లో కలెక్టర్లు భరోసా కల్పించాలన్నారు. తేమ శాతం ఉన్న పంటను కొనుగోలు విషయంలో అధికారులు రైతుల పక్షాన నిలిచి, సానుభూతి పెంపొందించే విధంగా అండగా నిలవాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆకాల వర్షాల కారణంగా ఇబ్బందులకు గురి అయిన ప్రజలకు అవసరమైన పునరావాస కేంద్రాల ద్వారా సహాయ సహకారాలు అందజేస్తు, అందుకు అనుగుణంగా కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమేరకు అధికారులందరూ బాధ్యత వహించాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. అనంతరం ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న రహదారులను గుర్తించి అత్యంత ప్రాధాన్యతతో వెంటనే మరమ్మతులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. ప్రతి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైన్లు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు, శానిటేషన్ పై దృష్టి సారించాలన్నారు. ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా అత్యంత జాగ్రత్త ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న రెండు నెలల్లో ఎదుర్కొనే పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక లను సిద్ధం చేసుకోవాలన్నారు. రబీ సీజన్ సాగు నీరు, ప్రజల అవసరాలకు అనుగుణంగా త్రాగునీటి కూడా అందుబాటులో ఉండే విధానం పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు.

జిల్లా ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్ కి జిల్లాలో చేపట్టిన తుఫాను ప్రభావం, అనంతరం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలో చేపట్టిన చర్యలు పై కలెక్టర్ మాధవీలత వివరాలు తెలిపారు. వర్షాల కారణంగా పొలాల్లో నీరు నిలువ ఉండి పంటలు నష్టపోయిన ప్రాంతాలలో వ్యవసాయ శాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాలు ఉన్నట్లయితే నమోదు చేసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి ఇతర ఏ నష్టాలైనా ఉన్నట్లయితే రెండు రోజులలో నివేదిక అందచేస్తామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు ను చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందన్నారు. పొలాల్లో నీరు నిల్వ ఉన్న చోట్ల ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా బయటకు తోడించడం జరిగిందని చెప్పారు. ఉద్యానవన పంటలకు సంబంధించి జిల్లాలో బనానా, టమోటా, దోస పంటలకు నష్టం వాటిలిందని క్షేత్రస్థాయిలో ఆయా ఆర్బికె లు వారీగా వివరాలు సహకరించడం జరుగుతున్నట్టు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, నగరపాలక సంస్థ కమిషనర్ కే దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ సి జగదీష్, డిఆర్ఓ జీ నరసింహులువివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టీయుకెలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘనంగా నివాళి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం ఉదయం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకుని జెఎన్‌టియుకె అధికారులు ఆయనకు ఘన నివాళులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ విచ్చేసి డా.బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమానికి జెఎన్‌టియుకె ఎస్సీ, ఎస్టీ లైజనింగ్ ఆఫీసర్ ఎం.కుమారస్వామి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ దేశ రాజ్యాంగాన్ని రూపొందించి భారత రాజ్యాంగ పితామహుడిగా అందరి మన్ననలు పొందారన్నారు. దేశంలోని అసమానతులను సంస్కరించిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతామూర్తి, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అని పేర్కొన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతీ ఒక్కరు డా.బి.ఆర్.అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాల సాధనకు కృషిచేయాలనిపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, విభాగాధిపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు అండగా జనసేన



**పెదపూడి, మేజర్ న న్యూస్ :** మీచౌంగ్ తుఫాన్ భాధితులను జనసేన పార్టీ నాయకులు అండగా నిలుస్తున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా పెదపూడి మండలం గొల్లల మామిడాడ ఎస్సి కాలనీలో పెంకిటిల్లు ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోయినా ఆస్తి నష్టం సంభవించింది. దీంతో భాధిత నిరుపేదైన కుటుంబం బల్ల శ్రీరాములుకు జనసేన జిల్లా నాయకులు రావడ నాగు ఆధ్వర్యంలో బియ్యం, కూరగాయలు, నగదు అందజేసి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నాగు మాటాడుతూ తుఫాన్ బాధితులను ప్రభుత్వం పరంగా అన్నివిధాలుగా ఆదుకోవాలని కోరారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో నేటి విద్యార్థిని విద్యార్థులు చదువుపై ఆసక్తిని పెంపొందించుకోవాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ జగన్నాధపురం సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల హాస్టల్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా నగర కమిటీ సభ్యులు దడాల ఆదర్శ కార్తిక్ అధ్యక్షతన జరిగిన సభకు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు, హాస్టల్ వర్కర్ సుబ్బలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేద కుటుంబంలో పుట్టి చదువులో ప్రపంచంలోనే రెండో వ్యక్తిగా నిలిచారని, నేటి విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని చదువులు పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్పంలో విశేషమైన కృషి చేశారని అన్నారు. అనేక దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశంలో అతిపెద్ద లిఖితమైన రాజ్యాంగాన్ని రచించారని అటువంటి వ్యక్తికి యావత్తు భారతదేశం ఘనమైన నివాళులర్పిస్తుందని అన్నారు. అంబేద్కర్ కు నేటి విద్యార్థిని, విద్యార్థులు నివాళులర్పించడం అంటే అంబేద్కర్ లా అందరూ బాగా చదువు పై ఆసక్తిని పెంపొందించుకోవాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ విదేశీ స్కాలర్షిప్‌కు రాష్ట్ర ప్రభుత్వం పేరు మార్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు జయరాం తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత రైతాంగాన్ని ఆదుకుంటాం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**పెదపూడి, మేజర్ న్యూస్ :** తుఫాన్ ప్రభావం కారణంగా పంట పాడైన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి మండలం కరకుదురు, ఏపీత్రయం, రామేశ్వరం గ్రామాల్లో భారీ వర్షానికి తడిచిన, ధాన్యపు రాశులను, నేలంటిన వరి పొలాలను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించి, రైతులతో మాట్లాడారు. అధికారులు తక్షణం మండలంలో పంట ఏ మేరకు పాడైందో అంచనాలు తయారు చేయాలన్నారు.

వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకోడానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి హయంలోనే పంట నష్టపోయిన రైతులకు ఇన్సురెన్స్, ఇన్పుట్ సబ్జెడీ మొదలగునవి సకాలంలో అందుతున్నాయన్నారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.సుభాష్, వైస్ ఎంపీపీ కరెడ్ల వెంకన్నబాబు, వీఆర్వోలు భాగయ్య, గొల్లపల్లి అంజిబాబు, కరెడ్ల రమేష్ బాబు , రైతులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక అధికారి సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక అధికారి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.యువరాజ్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2024 రూపకల్పనకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ఓటరు జాబితా సవరణ పట్టడం జరిగిందన్నారు. జిల్లాలో చేపట్టిన ఓటర్ జాబితా రూపకల్పనకు సంబంధించి మార్పులు, చేర్పులు, తొలగింపు, అభ్యంతరాలు, ఫాం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి తీసుకున్న చర్యలపై ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమంగా సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో దోస రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, కాకినాడ పట్టణ నియోజకవర్గ ఈఆర్వో, కాకినాడ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, కాకినాడ గ్రామీణ నియోజకవర్గం ఈఆర్వో, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిశోర్, పెద్దాపురం నియోజకవర్గం ఈఆర్వో, పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు, తుని ఈఆర్వో, కెఎస్ఈజెడ్ ఎస్డీసీ ఎవీఎన్ సత్యనారాయణ, ప్రత్తిపాడు నియోజకవర్గం ఈఆర్వో, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు, జగ్గంపేట నియోజకవర్గం ఈఆర్వో, ఏపీజీడీసీ ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, పీఠాపురం నియోజకవర్గం ఈఆర్వో, కుడా వీసీ సుబ్బారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ కాంగ్రెస్), పెదిరెడ్డి రవికిరణ్ (భాజపా), గదులు సాయి బాబా(టీడీపీ), కె.వీరబాబు (సీపీఎం), ఎస్.అప్పారావు(బీఎస్పీ), ఎం.రామ్మోహన్ (ఆమ్ ఆద్మీ పార్టీ), ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘననివాళి అర్పించిన ఎమ్మెల్యే చిట్టిబాబు



పి.గన్నవరం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అంబేద్కర్‌కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్.రవీంద్ర నాద్ టాగూర్ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. నరేంద్రపురం శివారు గుత్తులవారిపాలెంలో మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ నివాస మందు నవ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పి.గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సాహితి సమితి చైర్మన్ నెలపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఎంపీపీ శ్రీ మతి జి నాగలక్ష్మి శ్రీనివాస్ ఎంపీడీఓ యమ్ భారతి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీ పురుష భేదం లేకుండా ఉన్నవాడు లేనివాడు అని తేడా లేకుండా 18 సంవత్సరముల నిండిన ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించిన దేశ ఉద్దారకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చరా...?

- మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్:** అంగన్వాడీ ఉద్యోగులకు, వై.సి.పి.ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, హామీలను నెరవేర్చక పోతే,డిసెంబర్ 8,వ తేదీ నిరవధిక సమ్మెకు మద్దతుగా జనసేన పార్టీ,నిలుస్తుందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ,స్పష్టంచేశారు. బుధవారం, ఆయన మాట్లా డుతూ ఎన్నీ పోరాటాలు చేసినా కనీసం స్పందించలేదని,ఆయన విమర్శించారు. హామీలు అమలు చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మె నోటీసు ఇచ్చిన వారిలోమండల కార్య దర్శి సోడి గంగాధర్,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు,సున్నం రంగమ్మ,రాజేశ్వరి,కనకలక్ష్మీ,సునీత,సుజాత, పాల్గొన్నారు.

# ఘనంగా 'స్నేహ సంహిత' లయన్స్ జోనల్ మీట్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ లయన్స్ సేవాసంస్థ లయన్స్ డిస్ట్రిక్ట్ 316బి 'స్నేహసంహిత' పేర జోన్ సోషల్ మరియు ఫ్యామిలి గెట్‌టు గెదర్ జోన్ చైర్‌పర్సన్ కటకం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ జోన్ పరిధిలో ఉన్న లయన్స్ ఎలైట్, లయన్స్ సఖి, లయన్స్ మనం, లయన్స్ ఫ్రెండ్స్ క్లబ్‌లకు చెందిన అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి ముంజులూరి విశ్వేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తూ గత అయిదు మాసాలుగా లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల సమీక్షతో పాటు వారందించిన లయన్స్ సహకారానికి అవార్డులతో సత్కరించడం పరిపాటిగా వస్తోందన్నారు. సభ్యులపట్ల స్నేహభావం పెంపొందించడంతో పాటు క్లబ్‌ల మధ్య సేవాపోటీ పెంచడం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. జోన్ చైర్‌పర్సన్ కటకం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ నాలుగు క్లబ్‌లు నిర్వహించిన సేవా కార్యక్రమాలతో పాటు సభ్యులలో ఉత్సాహాన్ని పెంచే విధంగా చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, ఇతర లయన్ జోన్ కమిటీలకు మార్గదర్శకంగాను మరియు స్ఫూర్తిదాయకంగాను ఉందన్నారు. జోన్ చైర్‌పర్సన్ కటకం శ్రీనివాసరావు మాట్లాడుతూ జోన్ సోషల్ అవార్డ్స్‌ను ప్రకటించడం ద్వారా మరిన్ని సేవాకార్యక్రమాల నిర్వహణకు క్లబ్ కార్యవర్గం రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తుందన్నారు. మహిళా క్లబ్‌ల సభ్యులు సైతం సేవాకార్యక్రమాలు నిర్వహణలో కొత్తపంథాను ఎంపిక చేసుకోవడం లయన్స్ డిస్ట్రిక్ట్‌లోనే ప్రత్యేక దృష్టిని ఆకర్షించిందని కొనియాడారు.

జోన్ సోషల్ మీట్‌లో ఇరవై మందికి ఉత్తమ అవార్డులతో సత్కరించడం జరిగిందని తెలిపారు. జోన్ సోషల్ అవార్డ్స్ వివరాలు - బెస్ట్ క్లబ్‌గా లయన్స్ సఖి, ద్వితీయ్ బెస్ట్ క్లబ్‌గా లయన్స్ ఎలైట్ క్లబ్, ఫస్ట్ బెస్ట్ క్లబ్ ఇన్ జాయినింగ్ న్యూ మెంబర్స్‌లో లయన్స్ సఖి, ఈ విభాగంలో ద్వితీయ అవార్డ్‌ను లయన్స్ మనం, బెస్ట్ క్లబ్ ఇన్ సర్వీస్ ఏక్టివిటీస్ విభాగంలో ప్రధమ అవార్డ్‌ను లయన్స్ సఖి, ద్వితీయ అవార్డ్‌ను లయన్స్ ఎలైట్, బెస్ట్ క్లబ్ టు సపోర్ట్ ఎల్.సి.ఐ.ఎఫ్ విభాగంలో ప్రధమ అవార్డ్‌ను కాకినాడ ఎలైట్, ద్వితీయ అవార్డ్‌లను కాకినాడ సఖి మరియు కాకినాడ ఫ్రెండ్స్, అంతర్జాతీయ లయన్స్‌కు క్లబ్ నుండి చెల్లించే విభాగంలో ప్రధమ అవార్డ్ లయన్స్ ఎలైట్, ద్వితీయ అవార్డ్ లయన్స్ ఫ్రెండ్స్, ఫస్ట్ బెస్ట్ క్లబ్ టు కవర్ ఆల్ గ్లోబల్ కాజెస్ విభాగంలో కాకినాడ సఖి, బెస్ట్ మీటింగ్ క్లబ్ ఆఫ్ ది జోన్ విభాగంలో లయన్స్ ఫ్రెండ్స్, బెస్ట్ సస్టయినబుల్ క్లబ్ ఆఫ్ ది జోన్ విభాగంలో లయన్స్ మనం, ఫస్ట్ బెస్ట్ క్లబ్ అధ్యక్ష విభాగంలో కాకినాడ సఖి అధ్యక్షురాలు సామా రత్నమాల, ద్వితీయ అవార్డ్ లయన్స్ ఎలైట్ అధ్యక్షులు ఎన్.వి.వి.సుబ్రహ్మణ్యం, ఫస్ట్ బెస్ట్ క్లబ్ సెక్రటరి విభాగంలో లయన్స్ ఎలైట్ కార్యదర్శి బులుసు కిషోర్‌కుమార్, రెండవ అవార్డ్‌ను లయన్స్ సఖి కార్యదర్శి జి.కోమలి, బెస్ట్ క్లబ్ సెక్రటరి విభాగంలో ప్రధమ అవార్డ్‌ను కాకినాడ ఎలైట్ కోశాధికారి పి.వి.రాఘవరావు, ద్వితీయ అవార్డ్‌ను లయన్స్ ఫ్రెండ్స్ కోశాధికారి అచ్చుత శ్రీనివాస్‌లు కైవసం చేసుకున్నారు. వీరందరికీ అవార్డ్‌లను కటకం శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేసారు. కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బాదం బాలకృష్ణ, లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి కిషోర్‌కుమార్, మైలవరపు సత్యనారాయణ (ఎమ్మెస్సార్), చల్లా నిరంజన్, సత్తిరెడ్డి, మండలిక వేంకటశాస్త్రి, గూడూరి సత్యనారాయణ, శివరావు, లయన్స్ ఫ్రెండ్స్ అధ్యక్షులు ఆదినారాయణ, కార్యదర్శి సురేష్ కుమార్, సఖి క్లబ్ అధ్యక్షులు రత్నమాల, కార్యదర్శి జి.కోమలి, మనం క్లబ్ అధ్యక్షులు కె.సుజాత, కార్యదర్శి అచ్యుతాంబతో పాటు నాలుగు క్లబ్‌లకు చెందిన లయన్స్ సభ్యులు పాల్గొన్నారు. తొలుత శాస్త్రోక్తంగా ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలను కటకం దంపతులు నిర్వహించారు.

# సమస్యలు విన్నవించాం

- పరిహారం అందించాలి
- జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి



**వి.ఆర్.పురం,మేజర్ న్యూస్ :** వరరామచంద్రాపురం మండలంలోని తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను అన్నీ విధాలుగా ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి,ఐ.టి.డి.ఏ.ప్రాజెక్టు ఆఫీసర్ వినతిపత్రం సమర్పించారు. బుధవారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ "మిచాంగ్"తుఫాన్ కారణంగా మండల వ్యాప్తంగా వందల ఎకరాల్లో వరి,మిర్చి,మొక్కజొన్న,పెసర, మినుములు, పొగాకు, పూర్తిగా(కొన్నిప్రాంతాల్లోపాక్షికంగా) దెబ్బతిన్నాయని, రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం ఇచ్చిన భూములకు,కూడా పంట నష్టపరి హారం ఇవ్వాలని సూచించారు. అలా ఇవ్వకపోతే రైతులు భిక్షాటన చేసే పరిస్థితులు నెలకొన్నాయని,ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. భూములకు,పరిహారం, ఇచ్చిననాడే ఆర్&ఆర్, ఇంటి డబ్బులు చెల్లించిఉంటే, మాకు ఈ పరిస్థితి వచ్చేది కాదు!కధాని,ఆయన అన్నారు. ఇక్కడ ఉండి వ్యవసాయం చేయకుండా ఏలా బ్రతకాలిని ఆయన ప్రశ్నించారు. పంటదెబ్బతిన్న ప్రతీ రైతుని ఆదుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల,పరిస్థితి ముందు నుయ్యి,వెనుక గొయ్యి, అనే సంధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికిప్పుడు,నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో మాజీ జడ్పీ. టి.సి.ముత్యాల రామారావు, రాష్ట్ర నాయకులు బొర్ర నరేశ్,మండల నాయకులు పెందుర్తి సుదర్శన్ రావు,జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, రైతులు తదితరులు హాజరయ్యారు.

## లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి..

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** రాజీపడదగిన సివిల్ మరియు క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడానికి ఈ నెల తొమ్మిదవ తేదీన నేషనల్ లోక్ ఆధాలత్‌ను స్థానిక కోర్టు సముదాయం నందు నిర్వహించనున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి ఎమ్.భాస్కరరావు తెలిపారు.

సివిల్, క్రిమినల్ చెక్కు కేసులు, ప్రామిసరీ నోట్ కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్.భాస్కరరావు తెలియజేసారు.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం,
7 డిశంబర్ 2023

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన అంగన్వాడీ కార్యకర్తలు



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం మూడు రోడ్ల జంక్షన్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ మా న్యాయమైన కోర్కెలు తీర్చమని ఎంతమందికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాదుడేలేదని వాపోయారు. అందుకని అంబేద్కర్ వర్ధంతి రోజున అయన విగ్రహానికి పూల మాల వేసి వినతి పత్రము ఇవ్వడం జరిగినది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బి.వెంకట లక్ష్మి, కె.నాగలక్ష్మి, జి.అనంతలక్ష్మి దేవి, జి.రాధా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని కొని రైతులను వెంటనే ఆదుకోండి

**– రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తుఫాన్ కారణంగా కళ్ళల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆ తడిసిన ధాన్యాన్ని శాంపిల్స్ పట్టుకుని కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకి చూపించి రైతులను ఆన్లైన్ పద్ధతిలో కాకుండా ఉన్నపళంగా ధాన్యం కొనుగోలు చేసి వెంటనే తరలించాలని విన్నవించుకున్నారు. ఆమె వెంటనే స్పందించి జాయింట్ కలెక్టరుకు సూచనలు ఇచ్చి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఆఫ్‌లైన్ పద్ధతిలో కొనుగోలు చేయాలని అన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించిన కలెక్టర్‌కి జ్యోతుల నెహ్రూ ధన్యవాదాలు తెలిపారు. జ్యోతుల నెహ్రూ వెంట జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు ఉన్నారు.

# మేము పాలకులం అయ్యామంటే అది అంబేద్కర్ చలవే

**– పిసిసి మెంబర్ అరిగెల అరుణ కుమారి**

**పెరవలి, మేజర్ న్యూస్ :** సమాజంలో అట్టడుగు వర్గాలమైన దళితులు గిరిజనులు వెనుకబడిన కులాల వారు పాలకులం అయ్యామంటే అదంతా భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చలవేనని పిసిసి మెంబర్ తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అరిగెల అరుణకుమారి అన్నారు. డిసెంబర్ 6వ తేదీ బుధవారం పెరవలి మండలం ముక్కామల గ్రామంలోడా భీంరావ్ రాంజీ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాలలు అర్పించారు. ఈ సందర్భంగా అరిగెల అరుణ కుమారి, మాట్లాడుతూ యువతి యువకులకు కొంత మందికి ఆయన చేసిన సాహసాలు గురించి వివరించడమైనది. 1891 ఏప్రిల్ 14 వ తేదీన జన్మించిన డాక్టర్



అంబేద్కర్– 1956 డిసెంబరు 6 పరమపదించారని ఆయన ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని కొనియాడారు అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు అన్నారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలుచేశాడు.మొదట్లోన్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు. 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు అని ఆయనను స్మరించుకుని యువతీ యువకులకు చక్కటి సందేశం అందించారు.

## పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**– పశు సంవర్ధక శాఖ ఏడి తుమ్మల**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత మిచౌంగ్ తుఫాన్‌ను దృష్టిలో పెట్టుకుని తమ పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, పెద్దాపురం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.తుమ్మల. ఎన్.వి.ఏ.రామస్వామి తెలిపారు. బుధవారం ఆయన తెలుపుతూ ప్రస్తుతం ఉన్న తుఫాన్, భారీ వర్షాలను, అదే విధంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు అప్రమత్తంగా ఉండాలని, పశువులను మెరక ప్రాంతాలలో ఉండే విధంగా చేసి, లేగదూడలకు చలి గాలులు తగలకుండా చూసుకోవాలని తెలిపారు. అత్యవసర సమయంలో పశువుల అంబులెన్స్ నెంబరు 1962కు ఫోన్ చేసి ఉచిత సర్వీసు ఉపయోగించుకోవలసినదిగా ఆయన రైతులకు సూచించారు. గ్రామాలలో పశు వైద్యులు, వెటర్నరి అసిస్టెంట్లు రైతులకు అందుబాటులో ఉంటారని, వారిని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే పశువులకు వ్యాధులు రాకుండా దొమ్మ టీకాలు, జబ్బ వాపు టీకాలు వేయాలని ఆయన సూచించారు. రైతుల వద్దకు వెళ్ళి సమీకృత దాణా (టిఎంఆర్) బుక్ చేసి వారికి అందుబాటులో ఉంచాలని, సంబంధిత సిబ్బందికి ఆయన సూచించారు. పశువైద్య ఆరోగ్య కార్డులు రైతులకు అందించాలని తెలిపారు.

## కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ మహాసభను జయప్రదం చేయండి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఏపీ అమరావతి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ప్రథమ మహాసభను ఈనెల 10వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్నట్టు సంఘ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. పిఠాపురం రాజుగారి కోట వాటర్ ట్యాంక్ వద్ద మంగళ వారం జరిగిన సమావేశంలో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న లక్షలాదిమంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి మెరుగైన జీతభత్యాలు వైద్యం ఆర్థిక ఆర్థికేతర సమస్యల పరిష్కారం కోసం మహాసభను జరుపుతున్నామని అన్నారు. జిల్లా కార్యదర్శి రంగ భాస్కర్ మరియు మునిసిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యూలాండ్ టైటిలింగ్ యాక్టును ఉపసంహరించుకోవాలి

**– ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన న్యాయవాదులు**



**పిఠాపురం,మేజర్‌న్యూస్:** న్యూ లాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 ను ఉపసంహరించుకోవాలని ది .బార్ అసోసియేషన్ పిఠాపురం అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రాజా రావు, కె. ఎస్. ఆర్. భాస్కర్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు స్థానిక తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన న్యూ లాండ్ టైటిలింగ్ యాక్ట్ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ని గాని, బార్ అసోసియేషన్ లతో గాని సంప్రదించకుండా... ఎటువంటి చర్చ లేకుండా, ఎవరు అభిప్రాయాలు స్వీకరించకుండా ఏకపక్షంగా తీసుకువచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ చట్టం వల్ల కక్షిదారులకు మేలు కన్నా నష్టం ఎక్కువ జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టులు చేయాల్సిన పనిని ఈ చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల చేతుల్లో పెట్టడం భావ్యం కాదన్నారు. ఈ చట్టం కింద ప్రభుత్వం ద్వారా నియమించబడే అధికారులు రాజకీయ ఒత్తిడిలకు గురయ్యే అవకాశం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వేగంగా సులభంగా కేసులు పరిష్కారం కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినట్లు చర్యలు చేపట్టాలని వినతిపత్రం ద్వారా కోరారు. అందులో భాగంగా కోర్టుల సంఖ్య పెంచాలని, కోర్టులో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అవసరమైనచోట్ల ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. న్యూ లాండ్ టైటిలింగ్ యాక్ట్ కు వ్యతిరేకంగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 వరకు న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరిస్తున్నామని, 9వ తేదీ వరకు వివిధ రూపాల్లో తమ నిరసన తెలియజేసి ప్రజలకు ఈ చట్టం వల్ల ఎదురయ్యే అనర్ధాలు వివరించునున్నట్లు తెలిపారు.

## సామర్లకోటలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని సామర్లకోట మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ వూబా జాన్ మోజెస్ లు అన్నారు.మున్సిపల్ కమీషనర్ జే.రామారావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి వేడుక కార్యక్రమాన్ని నిర్వహించగా మున్సిపల్ కార్యాలయంలో వున్న అంబేద్కర్ విగ్రహానికి చైర్ పర్సన్, వైస్ చైర్మన్,కమీషనర్,మున్సిపల్ సిబ్బంది పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా సామర్లకోట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.సామర్లకోట 13 వ వార్డు లో కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలో టౌన్ ట్రాన్స్ కో ఏఈ రమేష్ బాబు 4 వ వార్డు కౌన్సిలర్ పిట్ట సత్యనారాయణ, 23వ వార్డ్ కౌన్సిలర్ పితాని కృష్ణ సచివాలయం సిబ్బంది పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు.దేశానికి అంబేద్కర్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

## పిఠాపురంలో ఘనంగా షటిల్ టోర్నమెంట్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల షటిల్ టోర్నమెంట్ పిఠాపురం షిటిల్ బాడ్మింటన్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందేపల్లి శ్రీనివాసరావు, రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులు నుంచి జరిగిన ఈ టోర్నమెంట్ కి ఉభయ గోదావరి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభ చూపించారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిధులుగా జిల్లా స్పోర్ట్స్ మాజీ సెక్రటరీ తనూజ విచ్చేసి మాట్లాడుతూ చిక్కిరెడ్డి రమణ, పితాని గణేష్ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అనంతరం ఉభయ గోదావరి జిల్లాల క్రీడాకారులను కలిసి అభినందనలు తెలియచేసారు. ఈ షటిల్ టోర్నమెంట్లో జిల్లా విభాగంలో తుని పట్టణానికి చెందిన ఆదిత్య అభిలు విజేతలుగా నిలిచారు. ద్వితీయ భాగంలో రాజమహేంద్రవరం నకు చెందిన అభిరామ్ పార్టనర్స్ గెలుపొందారు.వెటరన్ విభాగంలో విన్నార్స్ గా అట్టాడ ప్రసాద్ శ్రీనివాస్ కైవాసం చేసుకున్నారు. ద్వితీయ స్థానంలో కాకినాడకు చెందిన రంగా భద్రం లు ద్వితీయ స్థానంలోగెలుపొందారు. నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన టోర్నీలో పిఠాపురంనకు చెందిన సత్య, నబ్బు విన్నర్ గా నిలిచారు. ద్వితీయ స్థానంలో నాగులాపల్లి గ్రామానికి చెందిన వంశీ అభిరామ్ లు గెలుపొందారు. ఈ టోర్నమెంట్ ఇంత ఘనంగా ద్విగ్విజయంగా జరిగిందని దీనికి సహాయ సహకారాలు పిఠాపురం షటిల్ బాడ్మింటన్ ప్లేయర్స్ అందించారని టోర్నమెంట్ ఆర్గనైజర్ శ్రీనివాస్ (ఎన్ ఎస్ )మీడియా ముఖంగా తెలిపారు.

## పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో బుధవారం ఉదయం 8.30 వరకు నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 169.8 మి.మీ., తుని 124.2 మి.మీ., రౌతులపూడి 253.4 మి.మీ., శంఖవరం 265.6 మి.మీ., ఏలేశ్వరం 168.4 మి.మీ., జగ్గంపేట 140.4 మి.మీ., కిర్లంపూడి 173.2 మి.మీ., ప్రత్తిపాడు 162.0 మి.మీ., తొండంగి 189.0 మి.మీ., పెద్దాపురం 94.4 మి.మీ., గండేపల్లి 84.4 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించిన బార్ అసోసియేషన్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. బార్ ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు పలివెల సత్యనారాయణ, సాయి ప్రసాద్ వాడ్రేవు లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ దేశానికి దిశానిర్దేశం చేశారన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. న్యాయవాదులు ఎడ్ల కుటుంబరావు, అబ్బూరాం లు అంబేద్కర్ పై గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి చిన్నం వీర్రెడ్డి, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్లా ప్రుధ్వీ, న్యాయవాదులు కొండేపూడి భరత్ కుమార్, పి.సంపత్‌రావు, కోటిపల్లి లోవరాజు, కె.వి.వి. సత్యనారాయణ,నేలపాటి వీరభద్ర రావు, సన్నపుకుమార్‌స్వామి, ఎం.వి.సుబ్బారావు, సూరంపూడి సత్యనారాయణ, కామేష్, జాన్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన జ్యోతుల నెహ్రూ

**– నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల్లో మిచౌంగ్ తుఫాను వల్ల మునిగిపోయిన వరి ధాన్యం రాశులను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి వరి ధాన్యాలు వెంటనే కొనుగోలు చేయాలని ఆయన కోరారు. తడిసిన ధాన్యం శాంపిల్స్ తీసుకుని కాకినాడ కలెక్టర్ ని కలవడానికి బయలుదేరి వెళ్లారు. నెహ్రూ రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా బస్సులు రైళ్లు విమానాలు రద్దు చేసిన ప్రభుత్వానికి రైతులకు ప్రత్యాయన్న ఏర్పాటు చేయాలని తెలియలేదని వారు నెహ్రూ వద్ద ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ వరి చేలను కోసి ధాన్యాన్ని రాసులు గా చేసుకున్నాక సమయానికి ప్రభుత్వం మిల్లులకు తలలించకుండా జాప్యం చెయ్యడం వల్ల ధాన్యం రాశులు తడిచి పోయి తీవ్రంగా నష్టం వాటిల్లిందని, కోతకు రెడీగా ఉన్నటువంటి వరి చేలు తడిచిపోయాయని పూర్తిగా నీట మునిగాయని, ఈ అకాల వర్షాలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. ఎకరాకు సుమారు 30వేల రూపాయలు పెట్టుబడులు అయ్యాయి అని పంట చేతికి వచ్చే సమయానికి ఈ తుఫాను వల్ల మొత్తం నాశనం అయిపోయాయని రైతులు వాపోయారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సొమ్మును వెంటనే చెల్లించాలని నెహ్రూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతులు అనేక సార్లు నష్టపోయినప్పటికి ఒక్క సారి కూడా రైతులను ఆదుకోలేదని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమం లో మారిశెట్టి భద్రం, ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య, కంటే బుల్లబులు, బిక్కిన బాబి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శేషారావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో డిసెంబర్ 6వ తేదీ బుధవారం నిడదవోలు మాజీ శాసనసభ్యులు ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ స్ఫూర్తి ప్రధాతకు ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతి రాజు రవి వర్మ తెలుగుదేశం పెరవలి మండల పార్టీ అధ్యక్షులు అతికాల కృష్ణమ్మ ఖండవల్లి సర్పంచ్ పులిదిండి నాగరాజు సానబోయిన హనుమంతు మంగం రామారావు రెడ్డి సత్యనారాయణ నల్ల సురేంద్ర వేంద్ర వెంకట రామమూర్తి వెంద్ర బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్‌కు ఘన నివాళి



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** బుధవారం బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేవరపల్లి గ్రామంలో జనసేన – టీడీపీ పార్టీల ఆధ్వర్యంలో ఆయన ఫోటో కు పూల మాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు పార్టీల నాయకులు గోపాల పురం జన సేన పార్టీ ఇంఛార్జి శ్రీ సువర్ణ రాజు, టీడీపీ ముఖ్య నాయకులు శ్రీ గన్నమని హరి కృష్ణ ,దేవరపల్లి జన సేన పార్టీ అధ్యక్షులు కంబాల సత్తిబాబు, చప్పటి శివ, ఉప్పులూరి రాంబాబు, కవల సీత, జాజిమొగ్గల శ్రీనివాస్ సురిసెట్టీ బాలు,అడబాల మణికంఠ, సురేష్, సుందర్ సింగ్, వెంకన్న మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు

## కీలక బాధ్యతలు నిర్వహించాలి

**– కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** హేతుబద్దీకరణతో కూడి, పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కీలక బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ కె మాధవీలత పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డి ఆర్‌ఓలు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, డిసెంబరు రెండు మూడు తారీఖులలో నిర్వహించిన ఓటరు జాబిత పరిశీలన, ఓటు నమోదు, గుర్తింపు కోసం నిర్వహించిన ప్రత్యేక శిబిరాలలో 17924 దరఖాస్తులు రావడం జరిగింది అన్నారు. వాటిలో ఫారం 6 కి చెంది 11154 ,ఫారం 7 కి చెంది 1634, ఫారం 8 కి చెంది 5136 లు వచ్చినట్లు తెలిపారు. 18 19 సంవత్సరాల మధ్యలో ఉన్న యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని, అందులో రాజకీయ పార్టీలు మరింత చురుకైనా పాత్ర పోషించాలన్నారు. బూత్ లెవల్ స్థాయిలో రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్లను నియమించాలని తెలియజేశారు. 47 పోలింగ్ కేంద్రాల పరిధిలో పదికి మించి ఓటర్లు 66 చిరునామాలలో 787 మంది ఓటర్లు ఉన్నరని, వాటిని పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ రెండో తేదీన జిల్లాకు చెందిన ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి ఎన్. యువరాజ్ జిల్లాకు రావడం జరుగుతోందని అన్నారు. పర్యటనలో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తేదీ భరత్, డి ఆర్వో జీ నరసింహులు, రాజకీయ పార్టీలు ప్రతినిధులు బిజెపి బి రామచంద్ర రావు, వైఎస్ఆర్సిపి కె రాజశేఖర్, టిడిపి పి ఎస్ సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే ఊపిరిగా బిఎస్పి పనిచేస్తుంది



**పెరవలి, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలే ఊపిరిగా బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందని బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ గుమ్మాపు చత్రసేన్ అన్నారు. డిసెంబర్ 6వ తేదీ బుధవారం పెరవలి సెంటర్‌లో బీఎస్పీ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీరాష్ట్ర కోఆర్డినేటర్ చిత్ర సీన్ తో పాటు జిల్లా నాయకులు గండి రమేష్ చిర్రారాజు చల్ల బత్తుల సత్యానందం నిడదవోలు నియోజకవర్గ బీఎస్పీ కన్వీనర్ వెన్నపు సుధాకర్ మండల అధ్యక్షుడు బద్ద జాన్ ఇతర బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.